


# 1. ఉపవాసము

**మూల వాక్యము :**

**యెషయా 58:3**

3 మేము ఉపవాసముండగా నీవెందుకు చూడవు? మేము మా ప్రాణములను ఆయాసపరచుకొనగా నీవెందుకు లక్ష్యపెట్టవు? అని అందురు మీ ఉపవాసదినమున మీరు మీ వ్యాపారము చేయుదురు మీ పనివారిచేత కఠినమైనపని . చేయించుదురు.

**"నేటి దినములలో చాలా మంది క్రైస్తవులు ఈ 40 రోజుల లెంట్ కాలములో ఉపవాసము వుంటారు. చివరి దినమైనటువంటి పునరుత్థాన పండుగ రోజు వారు అభిషేకాన్ని (పునరుత్థాన బలాన్ని) పొందుకోలేరు. పైగా యే అవసరతల నిమిత్తము వారు ఉపవాసమున్నారో ఆ అవసరతలు తీరవు. అప్పుడు వారు మా ఉపవాసాలు దేవుడు చూడలేదు, జవాబు ఇవ్వలేదు అని అంటారు. వాక్యానుసారము కాని, క్రమము క్రమశిక్షణ లేని ఉపవాసము నీకు జవాబులు ఇవ్వదు. పరిశుద్ధ బైబిలు గ్రంధములో ఎవరు ఎప్పుడు ఎందుకు ఉపవాసమున్నారో పరిశీలిద్దాం..... "**

## *దేని కొరకు ఉపవాసం ఉండాలి?*

1. శుభ ప్రయాణం కొరకు ఉపవాసముండాలి.

**ఎజ్రా 8:21**: "అప్పుడు దేవుని సన్నిధిని మమ్మును మేము దు:ఖపరచుకొని మాకును, మా చిన్నవారికిని, మా ఆస్థికిని శుభప్రయాణము కలుగునట్లుగా ఆయనను వేడుకొనుటకు అహవా నది దగ్గర ఉపవాసముండునని ప్రకటించితిని."




2. చనిపోవడానికి సిద్దంగా ఉన్న వారి కొరకు ఉపవాసముండాలి.

**2సమూయేలు 12 : 16,17 :** " యెహోవా ఊరియా భార్య దావీదునకు కనిన బిడ్డను మొత్తినందున అది బహుజబ్బు పడెను. దావీదు ఉపవాసముండి లోపలికి పోయి రాత్రియంతయు నేలపడియుండి బిడ్డ కొరకు దేవుని బతిమాలగా ఇంటిలో ఎన్నికయిన వారు లేచి అతనిని నేల నుండి లేవనెత్తుటకు వచ్చిరి గాని అతడు సమ్మతింపక వారితో కూడ భోజనము చేయక ఉండెను. "

**3. చనిపోయిన వారి కొరకు ఉపవాసముండాలి**

**1దిన 10 : 12 :** "ఫిలిష్తీయులు సౌలునకు చేసినదంతయు యాబేష్గిలాదు వారు వినినప్పుడు పరాక్రమశాలులైన వారందరును లేచిపోయి సౌలు శవమును అతని కుమారుల శవములను తీసికొని యాబేషునకు వచ్చి వారి యెముకలను యాబేషునందలి సింధూర వృక్షము క్రింద పాతిపెట్టి ఏడు దినములు ఉపవాసముండిరి

**4. పాపములను ఒప్పుకొనుట కొరకు ఉపవాసముండాలి.**

**నెహెమ్యా 9 : 1,2 :** " ఈ నెల ఇరువది నాలుగవ దినమందు ఇశ్రాయేలీయులు ఉపవాసముండి గోనెపట్టలు కట్టుకొని తలమీద ధూళి పోసుకొని కూడి వచ్చిరి. "

**5. పితరుల సమాధులున్న పట్టణము క్షేమము కొరకు ఉపవాసముండాలి.**

**నెహెమ్యా 1 : 4 :** " ఈ మాటలు వినినప్పుడు నేను కూర్చుండి ఏడ్చి కొన్ని దినములు దు:ఖముతో ఉపవాస ముండి ఆకాశమందలి దేవుని యెదుట విజ్ఞాపన చేసితిని. "

**ఫలితం** – **నెహెమ్యా 2 : 4 , 5** " అప్పుడు రాజు ఏమి కావలసి నీవు మనవి చేయుచున్నావని నన్ను అడుగగా నేను ఆకాశమందలి దేవునికి ప్రార్థన చేసి రాజుతో నీ సముఖమందు నేను దయపొందిన యెడల నా పితరుల సమాధులుండు పట్టణమును తిరిగి కట్టునట్లుగా నన్ను యూదా దేశమునకు పంపుదని వేడుకొనుచున్నానని నేను మనవి చేసితిని."

**6. స్వజనాంగము కొరకు, చట్టం మార్చబడడానికి ఉపవాసముండాలి.**

**ఎస్తేరు 4 : 16** " నీవు పోయి షూషనునందు కనబడిన యూదులందరిని సమాజ మందిరమునకు సమకూర్చి నా నిమిత్తము ఉపవాసముండి మూడు దినములు అన్నపానములు చేయకుండుడి. నేనును నా పనికత్తెలును కూడ ఉపవాసముందుము. ప్రవేశించుట న్యాయ వ్యతిరేకముగా నున్నను నేను రాజునొద్దకు ప్రవేశించెదను. నేను నశించిన నశించెదను. "




**ఫలితం – ఎవరు తీసిన గుంటలో వారే పడటం,**

**ఎస్తేరు 6 : 4 :** అప్పుడు ఆవరణములో ఎవరో ఉన్నారనిరాజు చెప్పెను. అప్పటికి హామాను తాను చేయించిన ఉరికొయ్య మీద మొర్దెకైను ఉరితీయింప సెలవిమ్మని రాజుతో మనవి చేయుటకై రాజు నగరి యొక్క ఆవరణములోనికి వచ్చియుండెను. (హామాను వంశమే లేదు,చట్టము చేసిన వారు హతమయ్యారు.) **ఎస్తేరు 9 : 13**

**7. సేవకు పంపించే వారు, వెళ్ళేవారు ఉపవాసముండాలి.**

**అపో.కా 13:1,2, 3:** అంతియొకయలోనున్న సంఘములో బర్నాబా, నిగెరనబడిన సుమెయోను, కురేనీయుడైన లూకియ చతుర్థాధిపతియైన హేరోదుతో కూడ పెంచుబడిన మనయేను, సౌలు అను ప్రవక్తలును బోధకులును ఉండిరి.

వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ నేను బర్నబాను సౌలును పిలిచిన పని కొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను.

అంతట వారు ఉపవాసముండి ప్రార్థన చేసి వారి మీద చేతులుంచి వారిని పంపిరి.

**8. గర్భఫలము కొరకు ఉపవాసముండాలి.**

**1సమూ 1 : 8** " ఆమె పెనిమిటియైన ఎల్కానా హన్నా నీవెందుకు ఏడ్చుచున్నావు. నీవు భోజనము మానుట ఏల నీకు మనో విచారణ ఎందుకు కలిగినది . పది మంది కుమాళ్ల కంటె నీకు విశేషమైన వాడను కానా అని ఆమెతో చెప్పుచు వచ్చెను."

**9. దేవుని పర్వతమునకు వెళ్లటానికి ఉపవాసము అవసరము.**

**1 Kings(మొదటి రాజులు) 19:8-** "అతడు లేచి భోజనముచేసి, ఆ భోజనపు బలముచేత నలువది రాత్రింబగళ్లు ప్రయాణముచేసి, దేవుని పర్వతమని పేరుపెట్టబడిన హోరేబునకు వచ్చి"

**కీర్తన 61 : 2** నేను ఎక్కలేని ఎత్తైయిన కొండ పైకి నన్ను ఎక్కించుము.

**10. దయ్యములను వెళ్లగొట్టుటకు ఉపవాసం ఉండాలి.**

**మార్కు 9 : 2–** అందుకాయన ప్రార్థనవలననే ( ఉపవాసము వలననే)గాని మరి దేనివలననైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను.